

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , మంగళవారం 17-02-2026 సంపుటి :02 సంచిక : 130 పేజీలు :04 వెల : 3.00


# జీవన్ రెడ్డి అసంతృప్తి

## ముున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక



కరీంనగర్, ఫిబ్రవరి 16:
జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నారు. తన ప్రతిపాదనను కాదని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వడంతో ఆయన కలత చెందారు. తన వర్గానికి చెందిన వ్యక్తికి కాకుండా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన సమిండ్ల వాణిని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎంపిక చేయడాన్ని ఆయన అవమానంగా భావిస్తున్నారు. సోమవారం జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'నా గురించి, పార్టీతో నాకు ఉన్న అనుబంధం గురించి మీకు తెలుసు. పార్టీలో కొనసాగాలనే విషయంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన ఎవరో వచ్చి మా మీద ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మా హక్కులను కాలరాస్తున్నారు. మా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను కాపాడలేకపోతున్నా. ఈ క్షోభ ముగింపు కాదు. ఈ వేధింపులు భరిస్తూ పార్టీలో కొనసాగగలుగుతామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ వేధింపులు భరించగలుగుతానా? ఎంత కాలం భరించగలుగుతాను? దీనికి పరిష్కారం ఏంటి? అని కూడా ఊహించలేకపోతున్నా' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



## రైతులకు తెలంగాణ ప్రభుత్వం

# తీపి కబురు

## పెండింగ్ బకాయిలు క్లియర్

హైదరాబాద్, ఫిబ్రవరి 16:
ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్ల కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్

# ముఠా గుట్టురట్టు

### అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్



3

హైదరాబాద్, ఫిబ్రవరి16 :
హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అక్రమ రవాణా మరోసారి బయటపడింది. గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 32 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో భాగంగా పోలీసులు కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోదాలు నిర్వహించారు.





న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: అంతర్జాతీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా స్థిరమైన వృద్ధితో భారత్ నేడు ప్రపంచానికి గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (ఎఫ్‌టీఏ) చర్చల్లో బలమైన స్థానంలో ఉండి బేరసారాలు నిర్వహించగలుగుతోందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల విషయంలో ఆత్మవిశ్వాసంతో బేరమాడే స్థితిలో లేకపోవటంతో ఒప్పందాలు కుదరలేదని విమర్శించారు.

3

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# పెద్దపల్లి జిల్లాలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



**శివనామస్మరణతో మార్మోగిన రాగినేడు**
**జనసంద్రంతో కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం**
**ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గ్రామం**

**తెలంగాణ జీవగడ్డ,పెద్దపల్లి**

హరహర మహాదేవ.. శంభో శంకర.. శివనామస్మరణతో జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరిగాయి. పెద్దపల్లి మండలంలోని దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన రాగినేడు స్వయంబు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పరిసరాలు వేలాది మంది భక్తులతో నిండిపోయాయి. చుట్టుపక్కల గ్రామాల నుండే కాక పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఐదారు వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు, భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర పోలీస్ హోసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్గుప్తా, కోలేటి శ్రీనివాస్ గుప్తా దంపతులు స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే స్వామి వారి కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించారు. గ్రామంలో ఉత్సవ మూర్తులు ఊరేగింపు సందర్భంగా కాంతారా, కాళికా, శివుడు, రాముడు, హనుమంతుని వేషధారణలు కోలాటాలు, యువతుల నృత్యాలు ఆలయ ఆవరణలో చిన్నారుల కూచిపూడి,భరత నాట్యం భక్తులను అలరించాయి. నృత్యాలతో అలరించిన చిన్నారులకు నిర్వాహకులు మెమంటో, శాలువాలతో సన్మానించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రెండు రోజులుగా నిరంతరం తీర్థ, ప్రసాదాలు, త్రాగునీరు, నిత్యాన్నదానం వంటి సౌకర్యాలు కల్పించారు.ఈ కార్యక్రమంలో రాగినేడు గ్రామ సర్పంచ్ సోమ కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ గుమ్మడి విజయ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పాలకవర్గం, గ్రామ పెద్దలు బుర్ర అంజయ్య, పడాల సత్యనారాయణ, పడాల తిరుపతి, నేరెళ్ల లక్ష్మణ్, గుమ్మడి రవి, శ్రీపతి శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాస్, తోడేటి తిరుపతి, మల్క మధునయ్య,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి జనగణన సమన్వయ కమిటీ సమావేశం



సచివాలయంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి జనగణన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్రంలో 2027 జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడానికి సమగ్ర ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. సచివాలయంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి జనగణన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2027 జనగణనకు రాష్ట్రంలో సమగ్ర ఏర్పాట్లు ప్రారంభించడానికి చర్చలు జరిగాయి. రాష్ట్రంలో జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం ఈసారి ప్రత్యేకత అని అధికారులు పేర్కొన్నారు. జిల్లాల స్థాయి సన్నద్ధత కోసం త్వరలో కలెక్టర్ల సమావేశాలు నిర్వహించనున్నారు. శాఖల మధ్య సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమని ప్రధాన కార్యదర్శి సూచించారు.అవసరమైన ఉద్యోగుల సంఖ్యపై అంచనా సిద్ధం చేయాలని, డిజిటల్ సర్వేలో స్లమ్ ప్రాంతాలు, దూర ప్రాంతాలు మిస్ కాకుండా పూర్తి కవరేజ్‌ని కల్పించాలని అధికారులు ఆదేశించారు. సిబ్బందికి నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. మొదటి దశలో సుమారు 90,000 ప్రభుత్వ ఉద్యోగులను ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లుగా నియమించనున్నారు. సమావేశంలో పలువురు ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక


# శక్తితోనే సాధించాం!-ప్రధాని మోదీ




అంతర్జాతీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా స్థిరమైన వృద్ధితో భారత్ నేడు ప్రపంచానికి గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద.....సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై కేసున్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: అంతర్జాతీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా స్థిరమైన వృద్ధితో భారత్ నేడు ప్రపంచానికి గొప్ప ఆర్థిక వృద్ధి కేంద్రంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద (ఎఫ్‌టీఏ) చర్చల్లో బలమైన స్థానంలో ఉండి బేరసారాలు నిర్వహించగలుగుతోందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాల విషయంలో ఆత్మవిశ్వాసంతో బేరమాడే స్థితిలో లేకపోవటంతో ఒప్పందాలు కుదరలేదని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఆదివారం ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ నుంచి వివిధ దేశాలతో ఎఫ్‌టీఏలు, దేశ వృద్ధి ప్రస్థానం, వికసిత్ భారత్ భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.అమెరికాతో ట్రేడ్ డీల్ విషయంలో ప్రతిపక్షాల విమర్శలను ప్రధాని తిప్పికొట్టారు. ట్రేడ్ డీల్స్ చర్చల్లో బలమైన స్థానంలో ఉండి బేరసారాసాలు నిర్వహించామని తెలిపారు. 'ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని పునరుద్ధరించటంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగింది. దానివల్లే మేం బలమైన స్థితిలో ఉండి వాణిజ్య ఒప్పంద చర్చల్లో బేరసారాలు నిర్వహించగలిగాం. వస్త్రాలు, తోలు, కెమికల్స్, చేతివృత్తులు, రత్నాలు తదితర రంగాల్లో ఎంఎ?సఎంఈ పరిశ్రమలు మరింత విస్తరించేలా ఎఫ్‌టీఏలను డిజైన్ చేశాం' అని ప్రధాని మోదీ విమర్శిచారు.ప్రైవేటు రంగానిదే కీలకపాత్ర

దేశ అభివృద్ధిలో ఇకపై ప్రైవేటు రంగమే కీలకపాత్ర పోషించనుందని ప్రధాని తెలిపారు. ఆవిష్కరణలు, దీర్ఘకాలిక సామర్థ్యం, అంతర్జాతీయ పోటీని తట్టుకొనే విషయాల్లో ప్రైవేటు రంగ సంస్థలు ధైర్యంగా పెట్టుబడులు పెట్టడంపైనే వికసిత్ భారత్ తర్వాతి దశ ఆధారపడి ఉందని చెప్పారు. వికసిత్ భారత్ ఆవిష్కరణలో మహిళలు కీలకపాత్ర పోషించనున్నారని పేర్కొన్నారు. 'వచ్చే పదేళ్లలో నిర్మాణాత్మక సంస్కరణలు, శక్తిమంతమైన ఆవిష్కరణలు, పరిపాలనలో మరింత సరళత అనే మూడు లక్ష్యాల సాధనకు ప్రాధాన్యం ఇస్తాం. స్థిరమైన సంస్కరణలు, ప్రైవేటు రంగంలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టడం, మౌలిక వసతుల కల్పనను కొనసాగించటం, డిజిటల్ పరివర్తనలపైనే దేశ వృద్ధి ఆధారపడి ఉంది. ప్రాథమిక స్థాయి నుంచి సంస్కరణలు చేపట్టడం వల్లనే నేడు ప్రపంచానికి భారత్ డిజిటల్ లీడర్‌గా ఎదిగింది. డాటా సెంటర్లు యువతకు భారీగా ఉద్యోగాలు కల్పించగలవు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీలను మనదేశంలో డాటా సెంటర్లు ఏర్పాటుచేసేందుకు ఆహ్వానిస్తున్నాం. తర్వాతి తరం టెక్నాలజీ విప్లవానికి నాయకత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు.మా ప్రతి బడ్జెట్ ప్రత్యేకమే..

రాష్ట్ర, జాతీయ స్థాయిలో కలిపి తాను గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వాధినేతగా ఉన్నానని మోదీ గుర్తు చేశారు. ఈ 25 ఏళ్లలో తాము రూపొందించిన ప్రతి బడ్జెట్ దేశాభివృద్ధిలో దేనికదే ప్రత్యేకమైనదని తెలిపారు. ఒక్కటి కూడా సాదాసీదా బడ్జెట్ కాదని పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా స్వల్పకాలిక లక్ష్యాలతో రూపొందించినది కాదని, దేశ దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రూపొందించినదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా మన రక్షణ రంగాన్ని ఆధునీకరించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు. అందులో భాగంగానే 2026-27 బడ్జెట్‌లో రక్షణ రంగానికి నిధులు పెంచినట్లు చెప్పారు. కాగా, ప్రధాని ఇంటర్వ్యూపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. చాలా జాగ్రత్తగా రూపొందించిన స్క్రిప్టు ప్రకారం ఇంటర్వ్యూ సాగిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ప్రధాని పబ్లిసిటీ స్టంటులో ఇదో భాగమని ఎద్దేవా చేశారు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు



హైదరాబాద్, ఫిబ్రవరి16 :

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అక్రమ రవాణా మరోసారి బయటపడింది. గచ్చిబౌలి ప్రాంతంలో ఈగల్ టీమ్ నిర్వహించిన తనిఖీల్లో కొకైన్ సరఫరా చేస్తున్న ముఠా గుట్టు రట్టైంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు 32 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్రాష్ట్ర డ్రగ్ పెడ్లర్‌తో పాటు మొత్తం ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో భాగంగా పోలీసులు కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోదాలు నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ నిల్వ చేసి, నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్‌ను గోప్యంగా నిల్వ చేసి, అవసరమైనప్పుడు వినియోగదారులకు అందించే విధంగా ముఠా పనిచేస్తున్నట్లు వెల్లడైంది.ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగం: మంత్రి అచ్చెన

పోలీసుల విచారణలో ఈ ముఠా డ్రగ్స్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా రవాణా చేస్తున్నట్లు బయటపడింది. ఈ విధంగా రవాణా చేయడం ద్వారా పోలీసులు గుర్తించకుండా ఉండాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ట్రావెల్స్ బస్సులను వినియోగించడం ద్వారా అనుమానం రాకుండా డ్రగ్స్‌ను నగరానికి తీసుకొచ్చినట్లు వెల్లడైంది. ఈ ముఠా గ్రాముకు రూ.7,000కు కొకైన్ కొనుగోలు చేసి, నగరంలో గ్రాముకు రూ.12,000కు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విధంగా భారీ లాభాలు పొందుతున్నట్లు విచారణలో తేలింది. నగరంలోని ఐటీ ఉద్యోగులు, యువత ప్రధానంగా ఈ డ్రగ్స్ వినియోగదారులుగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రగ్స్ సరఫరా కోసం ముఠా ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా వాట్సాప్ కాల్స్ ద్వారానే వినియోగదారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఫోన్ కాల్స్ చేయడం లేదా ప్రత్యక్షంగా కలవడం చేయకుండా.. వాట్సాప్ కాల్స్ ద్వారా మాత్రమే ఆర్డర్లు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.డెలివరీ కోసం డెడ్ డ్రాప్ పద్ధతి..డ్రగ్స్ డెలివరీ కోసం డెడ్ డ్రాప్ పద్ధతిని ఉపయోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ విధానంలో డ్రగ్స్‌ను ఒక నిర్దిష్ట ప్రాంతంలో వదిలి, వినియోగదారులకు ఆ లొకేషన్‌ను తెలియజేస్తారు. వినియోగదారులు అక్కడికి వెళ్లి డ్రగ్స్‌ను తీసుకెళ్తారు. ఈ విధానం ద్వారా సరఫరాదారులు, వినియోగదారులు ప్రత్యక్షంగా కలవకుండా ఉండటం వల్ల పోలీసులు గుర్తించడం కష్టమవుతుంది. మరో కీలక అంశం ఏంటంటే, ముఠా సభ్యులు తమ బ్యాంక్ అకౌంట్లను వినియోగించకుండా, స్నేహితుల బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విధంగా తమ అసలు గుర్తింపును దాచడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారు కొకైన్ వినియోగించినట్లు నిర్ధారణ అయింది. ఈ కేసులో ఇప్పటివరకు 15 మంది డ్రగ్స్ వినియోగదారులను పోలీసులు గుర్తించారు. వారిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.






# విజయ్ దేవరకొండ, రశ్మిక
# పెళ్ళి శుభలేఖ ఇదిగో!

విజయ్ దేవరకొండ, రశ్మిక వివాహం ఈ నెల 26న జరుగబోతోంది. దీనిని కేవలం కుటుంబ కార్యక్రమంగా నిర్వహించబోతున్నారు. అయితే మార్చి 4న జరిగే వెడ్డింగ్ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు.తెలుగు స్టార్ హీరో విజయ్ దేవరకొండ నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ అతి త్వరలోనే పెళ్ళి పీటలు ఎక్కబోతున్నారు. ఇటీవల జరిగిన వీరి వివాహ నిశ్చితార్థంకు సంబంధించిన వార్తను వారు అధికారికంగా తెలుపలేదు. కానీ మీడియాకు మాత్రం వారి పీఆర్ టీమ్ నుండి ఫోటోలు అందాయి. ఇప్పటి వరకూ ఇటు విజయ్ దేవరకొండ అటు రశ్మిక మందణ్ణ తమ పెళ్ళిపై స్పందించలేదు.మార్చి మొదటి వారంలో 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'..ఒకపక్క మార్చి 6న జరుగుబోతున్న అల్లు శిరీష్ వివాహానికి సంబంధించిన పెళ్ళి శుభలేఖల పంపిణీ జోరందుకుంది. చిరంజీవికి పెళ్లి కార్డును అందించి, ఆ విషయాన్ని బాహాటంగానే అల్లు శిరీష్ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా తెలియచేశారు. కానీ ఇటు పక్కన విజయ్ దేవరకొండ మాత్రం తన పెళ్ళి విషయంలో గోప్యత పాటిస్తున్నారు.ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (=వఝుత్ష్త్ర =వఽఽఎ) ని విజయ్ దేవరకొండ కలిసి, తన పెళ్ళికి ఆహ్వానించారు. ఆ విషయాన్ని మాత్రం మీడియాకు తెలియచేయలేదు. ఇదిలా ఉంటే... విజయ్ దేవరకొండ, రశ్మిక మందణ్ణ వివాహ ఆహ్వాన పత్రిక ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ నెల 26న వీరి పెళ్ళి జరుగబోతోంది. అయితే దాన్ని కేవలం కుటుంబ సభ్యులకు మాత్రమే పరిమితం చేశారు. మిగిలిన వారందరినీ మార్చి 4న హైదరాబాద్ తాజ్ కృష్ణాలో జరిగే రిసెప్షన్‌కు వీరు ఆహ్వానిస్తున్నారు. అందువల్ల వివాహం ఎక్కడ? ఎన్ని గంటలకు జరుగుతుందనే విషయాన్ని ఈ ఆహ్వాన పత్రికలో పేర్కొనలేదు.

